రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# శివోహం..

-ప్రారంభమైన అతిరుద్ర మహాయజ్ఞం

-మంత్రోచ్చరణతో మారుమ్రోగిన వికారాబాద్

-పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖులు



వేద మంత్రోశ్చరణతో అతిరుద్ర మహాయజ్ఞాన్ని ప్రారంభిస్తున్న వేద పండితులు

**వికారాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
అతిరుద్ర మహాయజ్ఞం బుధవారం వికారాబాద్ పట్టణంలోని చిగుర్లపల్లి మైదానంలో ఆధ్యాత్మిక సేవా మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ యజ్ఞం మొదటి రోజు కావడంతో పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగురపల్లి మంజుల రమేశ్‌లు పాల్గొన్నారు. అంతకు ముందు 150 మంది వేద పండితులు మంత్రోశ్చరణలో హోమాజ్ఞి వెలిగించారు. తదనంతరం పలువురు దంపతులు హోమ యజ్ఞం వద్ద ఉండి హోమాలు భక్తి శ్రద్ధలతో జరిపించారు. అతిరుద్ర మహాయజ్ఞం మొదటి రోజులో భాగంగా...వికారాబాద్ ఆధ్యాత్మిక సేవ మండలి ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ బాల మార్తాండ మహారాజు అధ్యక్షతన సంకీర్తన, గణపతి పూజ, రుద్రాభిషేకం, శత చండి, రాజశ్యామల హోమాలు జరిపించారు. ఈ పూజా కార్యక్రమాలను వీక్షించేందుకు వికారాబాద్ పట్టణ ప్రజలతో పాటు చుట్టూర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు ఆధ్యాత్మిక సేవామండలి సభ్యులు ఏర్పాటు చేశారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

## కానిస్టేబుల్ శంకర్‌ను పరామర్శించిన ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకోవడంతో కానిస్టేబుల్ శంకర్ గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఎస్పీ కోటిరెడ్డి ఆస్పత్రి వెళ్లి పరామర్శించి శంకర్‌కు పూర్తి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ కుటుంబంలో ఒక్కరు అయిన శంకర్ కానిస్టేబుల్ విధినిర్వహణలో గాయ పడడం బాధపకరమైన విషయమని శంకర్‌కి మరియు వారి కుటుంబ సభ్యులకు తోడు ఉంటామని సం ఘటన కారణమైన ట్రాక్టర్ డ్రైవరు,ఓనర్ పైన కేసు నమోదు చేయడం జరిగిందని అక్రమ ఇసుక రా వాణా చేస్తున్న వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంతటి వారు అయిన ఉపేక్షించేది లేదని తెలిపారు.

# ఆరోగ్య పథకాలు అభినందనీయం : మంత్రి సబితారెడ్డి



గర్భిణీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి,పక్కన జడ్పీ చైర్మన్ సునితారెడ్డి,ఎమ్మెల్యేలు మహేష్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి తదితరులు



పీడీఆర్ సమావేశానికి హాజరైన జనం

**పూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
మహిళా సమాజాన్ని సంరక్షించేందుకు మానవదృక్పథంతో ఆలోచించిన సిఎం కెసిఆర్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు మహిళా ఆరోగ్య సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం అభినందనీయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.బుధవారం మొదటగా తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా కేంద్రంలో శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుతో కలిసి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను లబ్దిదారులకు అందజేసిన వీడియో కాన్ఫరెన్స్ తిలకించారు.అనంతరం వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ సునితారెడ్డి,ఎమ్మెల్యేలు మహేష్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి,కలెక్టర్ నిఖిలలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తహీనతవల్ల అనారోగ్యం పాలవుతున్నారని సర్వేలు చేయించి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలన్న సదుద్ధేశంతో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లపథకాన్ని ప్రవేశ పెట్టినట్లు వివరించారు.ఇట్టి కిట్లలు సమకూర్చిన పౌష్టికాహారాన్ని వారేతినే విధంగా చూడాలని సూచించారు. ఆడబిడ్డలు ఆరోగ్యంగా ఉంటే సమాజం బాగుపడుతుందని, భావించిన సిఎం కెసిఆర్ ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దడంవల్ల కాన్పులరేటు ప్రభుత్వాసుపత్రుల్లో 30 నుండి 66శాతానికి పెరిగిందన్నారు.గర్భిణీ స్త్రీలు పరీక్షలకోసం వెళ్లే సమయంలో రవాణా సౌకర్యార్థం అమ్మఒడి పథకంలో భాగంగా 102 వాహనాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు.9 జిల్లాల్లో రూ.50 కోట్లతో గర్భిణీలకోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని,ఒక్కోకిట్టుకు రూ.1962 ఉంటుందని వివరించారు. బాలింతలకు కెసిఆర్ కిట్టుకూడా ఇవ్వడం జనుగుతుందని,మహిళల చదువులకోసం రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేశామని వివరించారు.గర్భిణీ స్త్రీలు సిజరింగ్ చేయించుకోకూడదని,సాధారణ కాన్పులకే ప్రాధాన్యతను ఇవ్వాలని జడ్పీ చైర్మన్ సునితా మహేందర్‌రెడ్డి సూచించారు.ప్రతి గర్భిణీకి రెండుసార్లు నూట్రిషన్ కిట్లు అందజేస్తారని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,జడ్పీటిసి మేఘమాలగుప్తా,స్థానిక సర్పంచ్ నవ్యానర్సింహ్మారెడ్డి,ఎంపిటిసి సల్మాబేగం,అదనపు కలెక్టర్ రాజీవ్‌శర్మ,డిఎంఅండ్‌హెచ్ఓ పాల్వన్ కుమార్,పరిగి ఏఎంసి మాజీ చైర్మన్ అజారుద్దీన్ ఎంపిడిఓ ఉమాదేవి,పలుశాఖల అధికారులు,పలుగ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

-ఎలక్టోరల్ రోల్ పరిశీలకురాలు నిర్మల

-దరఖాస్తులు పరిశీలించాలి

-సమస్యలు లేకుండా చూడాలి

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 21, ప్రభాతవార్త**
ప్రతి ధరఖాస్తును క్షుణ్ణంగ పరిశీలించి ఓటర్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎలాంటి సమస్యలు లేకుండ చూడాలని ఎలక్టోరల్ రోల్ పరిశీలకురాలు నిర్మల అధికారులను ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగ ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనిలో ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎలక్టోరల్ రోల్ పరిశీలకురాలు నిర్మల మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈఆర్వోలు, వారు తమ నియోజకవార్గల్లో ఓటరు నమోదు ప్రక్రియను జాబితాలో పేర్ల నమోదుతో పాటు సవరణలు, మార్పులు, చేర్పులు తొలగింపులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జిల్లాకు సంబంధించి ఫారం 6,7,8లకు సంబంధించిన కొన్ని ధరఖాస్తులను నిర్మల పరిశీలించారు. ఓటర్ల తొలగింపు విషయంలో చాలా జాగ్రత్తగ ఉండాలన్నారు. కారణాలను తెలియజేస్తూ జాబితాలో పేర్లను తొలగించాలని ఆమె సూచించారు. జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియతో పాటు అన్ని కార్యక్రమాలు బాగున్నాయని, ఈ విషయంలో ఈఆర్వోలు, బూత్‌లేవల్ ఆఫీసర్లకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఆమె సంబందిత అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ ఈఆర్వోలు, బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ప్రతి ధరఖాస్తులు సంబంధిత ఇంటికి వెళ్లి వివరాలు పరిశీలించి అర్హులైన వారి వివరాలను ఆన్‌లైన్‌తో పాటు నమోదు చేసే విధంగ చర్యలు చేపడుతున్నామన్నారు. ఓటరు జాబితాలో వివరాలు కల్గి ఉండి మరణించిన వారి ప్రాంతంలో కుటుంబ సభ్యులను విచారించి నోటీసులు జారీ చేసి తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దివ్యాంగులు, ప్రముఖుల ఓటర్ల వివరాలు పరిశీలించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. పట్టణాల్లో నివాసం ఉంటున్నప్పటికీ, గ్రామాల్లో వారికి ఓటు హక్కు ఉంటుందని, రెండు ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలు పరిశీలించి అధికారులతో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఈఆర్వోలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో సవరణలు,మార్పులు, చేర్పులు ఉంటే ఈఆర్వోలు,బిఎల్‌ఓలు అన్నింటిని క్షుణ్ణంగ పరిశీలించి అభ్యంతరాలు సైతం తెలుసుకుని ఏ మాత్రం పొరపాట్లు లేకుండ తమ విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు కలెక్టర్ వివరించారు. అధికారులకు పలు సార్లు సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఇబ్బందులు లేకుండ ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, ఈఆర్వోలు, ఆర్డీఓ రవి, ఏఈఆర్ఓలు, బూత్‌లేవలన ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో ఓటరు జాబితా విషయంపై అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న .ఎలక్టోరల్ రోల్ పరిశీలకురాలు నిర్మల,పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, పలువురు అధికారులు

# కచరా ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

-సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రజలను రోడ్లపై నిలబెట్టారు

-టిఆర్ఎస్‌ను దించడంలో యువత ముందుండి పోరాడాలి

-కెసిఆర్ కుటుంబమంతా స్కాములమయం

-బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి

-బిజెపిలో చేరిన కొడిచెర్ల సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఆయన అనుచరులు



బహిరంగ సభలో మాట్లాడుతున్న విజయశాంతి

**కొత్తూరు డిసెంబర్21,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కచరా ప్రభుత్వం నడుస్తుందని దాన్ని గద్దె దించాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి పిలుపునిచ్చారు.కొత్తూరు మండలంలోని కొడిచెర్లలో సర్పంచ్ వెంకట్ రెడ్డి బిజెపిలో చేరుతున్న సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు.కార్యక్రమానికి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్ వెంకట్ రెడ్డిని పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని దానిని గద్దె దించేందుకు యువత ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిందని కుటుంబ సభ్యులంతా స్కాంలలో ఇరుక్కున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 5 లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ ప్రజలను సిఎం కెసిఆర్ రోడ్లపైకి తెచ్చారని విమర్శించారు.యువత మహిళలు కెసిఆర్ ఇచ్చే డబ్బులకు ఆశపడి మళ్లీ టిఆర్ఎస్‌కి ఓటు వేస్తే ఇక తెలంగాణ ప్రజలను ఎవరు కాపాడలేదని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం లేదని ఒకసారి అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణ ప్రజలు బానిస బతుకులు బతకకుండా పోరాటం చేసి కెసిఆర్‌ను గద్దె దించాలని పిలుపునిచ్చారు.కొడిచెర్ల సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.ఇతర పార్టీల నుండి బిజెపిలో గిరిజనులు మహిళలు యువత పెద్ద ఎత్తున చేరారు.కళాకారులు ఆటపాటలతో సభా ప్రాంగణాన్ని అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుక్క నరసింహా రెడ్డి,డాక్టర్ ప్రేమ్ రాజ్,తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ శ్రీవర్ధన్ రెడ్డి,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,అశోక్ గౌడ్,భీమ్ రెడ్డి,కొత్తూరు పార్టీ మండల అధ్యక్షుడు మల్ రెడ్డి, మహేందర్ రెడ్డి,షాద్‌నగర్ కౌన్సిలర్ ప్రదీప్,కొత్తూరు ఎంపిటిసి ప్రసన్న నాగరాజు చారి,అమడాపురం నరసింహ గౌడ్,మాణిక్యం,శేఖర్ గౌడ్,రణధీర్ గౌడ్,పార్టీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న గ్రామస్తులు

## కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల టిఎస్ ఐ-పాస్, ప్రోత్సాహక కమిటీ సమావేశం

-జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, పాల్గొన్న జిల్లా అధికారి,తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 21, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల టిఎస్ ఐ-పాస్, ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిషేక్ ఆగస్త్య అధ్యక్షతన బుధవారం జరిగింది. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ సమావేశం జరిగింది. పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతుల మంజూరు పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ (04)ఎస్ సి. పారిశ్రామిక వేత్తకు రూ.9,93,529, (07)మంది ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రూ.16,44,712, పెట్టుబడి రాయితీ కింద మంజూరు చేయటం జరిగింది. (4) పరిశ్రమలలకు ముడిసరుకులు(బొగ్గు)మంజూరు చేయటం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా జనరల్ మేనేజర్ పి.రవీందర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భజలాల పెరుగుదలకు కుంటల నిర్మాణం ఎంతో అవసరం

**షాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
భూగర్భ జలాల పెరుగుదలకు పంటపొలాల్లో కుంటల నిర్మాణం ఎంతో అవసరమని ఎంపీడీవో అనురాధ, బాలవికాస సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్ తెలిపారు. షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడలో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పొలం కుంటల నిర్మాణంపై ఎంపీడీవో అనురాధ, బాలవికాస సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పొలంలో కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీరు వృథా పోకుండా భూమిలోకి ఇంకి, భూగర్భజలాలు అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయన్నారు. పొలానికి వాలుగా ఉన్న ప్రాంతంలో కుంటలు తవ్వి నీరు వృథా పోకుండా నిల్వ ఉండేలా చూసుకోవాలన్నారు. దీని వల్ల 5ఎకరాలలోపు తేమశాతం ఉంటుందన్నారు. రూ.25వేల ఖర్చుతో ఒక్క పొలం కుంట నిర్మాణం చేయుటకు బాల వికాస సంస్థ ముందుకు వచ్చిందన్నారు. రైతులు అరుతడి పంటల వైపు మొగ్గుచూపాలన్నారు. తిమ్మారెడ్డిగూడలో బాలవికాసం ఆధ్వర్యంలో నిర్మించిన 10పొలం కుంటల ద్వారా 8బోరు బావుల్లో నీరు సమృద్ధిగా అయ్యిందన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మద్దూరి శకుంతల పాండు, ఎంపీటీసీ సునీతారామస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మద్దూరి మల్లేష్, ఏవో వెంకటేశం, ఏఈవో గీతా, బాల వికాసం ప్రతినిధులు విక్రమ్, రంజన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి లింగం, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో అనురాధ

## నిందితుడిని పట్టుకున్న పోలీసులు

- అక్రమ ఇసుక దందా మానుకోవాలి : డిఎస్పి

- ఇసుక అక్రమార్కులపై నిరంతరం నిఘా

- ఎక్కడ ఇసుక కనిపించిన కేసు నమోదు చేయండి

**బషీరాబాద్,డిసెంబరు 21,ప్రభాతవార్త:**
విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ శంకర్ పై నుండి ట్రాక్టర్ తీసుకెళ్ళిన డ్రైవర్‌ను బషీరాబాద్ పోలీసులు ఎట్టకేలకు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు.బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్,గ్రామీణ సిఐ రాంబాబు కలిసి బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి నిందితుడి వివరాలను వెల్లడించారు.సోమవారం రాత్రి విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్‌కు అందిన ఫిర్యాదు మేరకు మండల పరిధిలోని ఇందార్చెడ్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తుండంగా ఆపేందుకు యత్నించిన కానిస్టేబుల్ పై నుండి ట్రాక్టర్ తీసుకెళ్లగా ఈ ఘటనలో కానిస్టేబుల్ రెండు కాళ్లు కోల్పోయాడు.ఈ ఘటనకు కారణమైన వ్యక్తి కర్ణాటక రాష్ట్రం అవులం గ్రామానికి చెందిన డ్రైవర్ (యజమాని) భీమారాయ (25) గా పోలీసులు గుర్తించారు. నిందితుడు కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా తాలుకలో తన బంధువుల వద్ద తలదాచుకున్న విషయం తెలుసుకున్న బషీరాబాద్ పోలీసులు బుధవారం తెల్లవారు జామున నాలుగు గంటలకు పట్టుకున్నట్లు డిఎస్పి తెలిపారు.నిందితుడిని పట్టుకునేందుకు నలుగురు జవాన్లతో రెండు బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల్లో పట్టుకున్నట్లు తెలిపారు.ఈ అఘయిత్యానికి వడిగట్టిన నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి,ఎస్ఐ,సిఐ

# వైభవోపేతంగా పదునెట్టాంబడి ప్రతిష్టా మహోత్సవం

-హంపి పీఠాధిపతి ఆధ్వర్యంలో వేడుకలు

-మారుమ్రోగిన అయ్యప్పస్వామి నామస్మరణం

-భారీగా తరలివచ్చిన స్వాములు, భక్తులు

-ఎన్‌బిసి మాజీ మెంబర్, ఆలయ చైర్మన్ ఆచారి



ఆలయం వద్ద ప్రత్యేక హోమం నిర్వహిస్తున్న పీఠాధిపతి, చిత్రంలో ఆచారి, తదితరులు

**ఆమనగల్లు డిసెంబర్21, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ గల శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు జరిగిన అయ్యప్పస్వామి ధ్వజ, పదునెట్టాంబడి ప్రతిష్టా మహోత్సవం వైభవోపేతంగా కొనసాగి అట్టహాసంగా ముగిసింది. డిసెంబర్ 19 నుండి 21 వరకు ఆలయంలో ప్రతిష్టా మహోత్సవాన్ని భక్తిశ్రద్దల మధ్య అత్యంత కన్నుల పండువగా వేడుకలు జరిగాయి. ఎన్‌బిసి మాజీ మెంబర్, ఆలయ చైర్మన్ తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో ఆలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకోవడంతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. చివరిరోజు బుధవారం శ్రీశ్రీశ్రీ విరూపాళ్ళ భారతీస్వామి చేతుల మీదుగా ఆలయంలో ధ్వజ స్థంభం భక్తిశ్రద్దల మధ్య జరిగింది. ధ్వజ స్థంభ మహోత్సవం సంధర్బంగా భజనలు, కీర్తినలు, పూజలతో హరిహరపుత్ర అయ్యప్పస్వామి నామస్మరణ మ్రోగింది. చివరిరోజు హోమాలు, స్వస్తివాచనం, స్థాపితాదేవత పూజలు, ప్రసాదన్యాసం, బ్రహ్మశిల సంస్కారం, ధాతున్యాస, బీజన్యాసరత్నవ్యాసములు చేశారు. కాగా గత కొన్ని రోజుల నుండి ఆలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అలాగే చివరిరోజు సాయంత్రం ఆలయం వద్ద పడిపూజ ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో స్వాములు, సాధారణ భక్తులు హాజరైనారు. మహోత్సవంలో మాజీ ఎంపిపి తల్లోజు లలితమ్మ, సింగిల్ విండో మాజీ చైర్మన్ తల్లోజు వెంకటయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు సత్యనారాయణ, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, గుర్రం కేశవులు, సుందూరి చంద్రశేఖర్, గోరటి నర్సింహ్మా, రేజింతల శ్రీను సహారా, ఆమనగంటి సంజీవ్‌కుమార్, నాగిళ్ళ అశోక్, మొక్తాల అంజయ్య, పాపిశెట్టి రాము, మస్న హప్పి, దొంతు సత్యం, ఎన్ఆర్ అశోక్, మంచని రాజు, కొరివి వెంకటయ్య, బికుమాండ్ల సిద్దార్థ, హిందూ శ్రీశైలం, టిల్లుయాదవ్, పల్లె అల్లాజిగౌడ్, చుక్క అల్లాజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో ఏసీ అభిషేక్ ఆకస్మిక తనిఖీ



ఘట్‌కేసర్ డంపింగ్‌యార్డ్‌ను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

**ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య బుధవారం ఉదయం ఘట్‌కేసర్‌లో అకస్మిక తనిఖీ చేశారు. ఉదయం 6 గంటలకే ఘట్‌కేసర్ చేరుకున్న ఆయన కొండాపూర్ రోడ్డులో పారిశుద్య పనులను చూశారు. అనంతరం సర్వేనంబర్ 152లోని డంపింగ్‌యార్డు, ఎరువుల తయారీని పరిశీలించి నిర్వహణపై ఆరా తీశారు. మున్సిపాలిటీలో పారిశుద్య నిర్వహణ సక్రమంగా చేయాలని పరిశుభ్రమైన పట్టణంగా ఉండాలని, అభివృద్ధికి సహకరిస్తామని అదనపు కలెక్టర్ అభిషేక్ పేరొ క్నారు. ఏసీ వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## అనుమతులు లేకుండా అక్రమ సుద్ద తవ్వకాలు

-పట్టించుకోని మైన్స్, రెవెన్యూ అధికారులు

-ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

**పెద్దేముల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమంగా సుద్ద తవ్వకాలు జరుపుతున్న అటువైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు.గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం లీజులు ఇవ్వకున్న సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అక్రమార్కులకు సుద్ద వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. పట్ట పగలే జేసిబి, ఇటాచీలతో తవ్వకాలు జరుపుతున్న సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని,ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. గత సంవత్సరం కూడా అక్రమంగా జరిపిన సుద్ద తవ్వకాలపై రైతులు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తాయి. పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 19లో సుమారు 18 ఎకరాల వరకు సుద్ద భూములు ఉన్నాయి. అనుమతులు లేకున్న అక్రమార్కులు దరాజగా తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఎవరైన అడిగితే లీజు ఉందని బుకాయిస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమ సుద్ద తవ్వకాలు జరిపి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతా తతంగం జరుగుతున్న మైన్స్, రెవిన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూసిన దాఖాలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయాన్ని తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డిని వివరణ కోరగా అనుమతులు లేకుండా సుద్దతవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని, ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.



అక్రమంగా సుద్ద తవ్వకాలు చేపట్టిన దృశ్యం

